# 8

# ప్రభువైన యేసు భూలోకానికి ఎందుకు వచ్చినట్టు?

మీ పట్టణంలో నీవు రోడ్డుమీద నడిచిపోతూ ఉంటే, ఒక న్యూస్ రిపోర్టర్ (విలేఖరి) నీ ప్రక్కకు వచ్చి నడుస్తూ, "లోకారంభమునుంచి జరిగిందని నీవు నమ్మే అత్యంత ఘనమైన ఏకైక సంఘటన ఏది?" అని నిన్ను అడిగినట్టయితే, నీవు ఏమి చెప్తావు? దానికి నీవు ఎలా జవాబిస్తావు? మానవ చరిత్రయంతటిలో తక్కిన వాటినన్నిటిని మించిన పెద్ద సంభవం లేక సంఘటన ఏది? ప్రభువైన యేసు మనకు రక్షకుడుగా ఉండడానికి ఈ లోకానికి అరుదెంచాడనేది నా జవాబు అయ్యుంటుంది.

ప్రపంచ చరిత్రలో అత్యంత విస్తారముగా వ్యాపించిన సంభవం దేవుని కుమారుని జీవితమైయుండాలి. ఆయన నరావతారం, ప్రభువైన యేసు సశరీరుడుగా ప్రత్యక్షమవ్వడం అయ్యుండాలి. ప్రభువైన యేసు దేవుని స్వరూపము కలిగినవాడైయుండియు, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదని పౌలు వ్రాశాడు. ఆయన "దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను," మరియు "ఆయన ఆకారమందు మనుష్యుడుగా" కనబడ్డాడు (ఫిలిప్పీ. 2:7). యోహాను ప్రకారమైతే, "ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి" (యోహాను 1:14).

క్రీస్తు తానెన్నడూ దేవుడే కానట్లుగా మానవుడయ్యాడు. ఆయన ఎన్నడూ మానవుడే అయి ఉండలేదని మనం చెప్పేటట్లుగా దేవుడయ్యాడు. నరరూపు దాల్చడంతో ఆయన ఎంతగా తన్ను తాను మానవ జాతితో ఒకనిగా చేసికొన్నాడంటే, మానవులందరు ఎలా జన్మించారో, ఆయన కూడా అలాగే జన్మించారు (లూకా 2:6), నరులందరు

ఎలా పెరిగారో (ఎదిగారో) ఆయన అలాగే పెరిగాడు (లూకా 2:40), నరులందరు దేనికి వారసులయ్యారో ఆ బాధలన్నిటికి ఆయన కూడా లోనైయ్యాడు (హెబ్రీ. 5:8, 9), రోగము, క్షీణత, మరణంచేత తాకబడే శరీరంలోనే ఆయన జీవించాడు-నరులు సిలువమీద చంపగలిగే దేహంలోనే ఆయన బ్రతికాడు (ఫిలిప్పీ. 2:8, 9). ఆయన సంపూర్ణంగా మానవుడయ్యాడు, అందువలన, ఆయన మనుష్య కుమారుడు; అయినా సంపూర్తిగా దేవుడైయున్నాడు, అందునుబట్టి, ఆయన దేవుని కుమారుడు (హెబ్రీ. 2:14, 17, 18). ఒకే వ్యక్తిలో మానవత్వము దేవత్వము పరిపూర్ణంగా కలిపినవాడై యున్నాడు. ఆయన తన దేవత్వాన్ని త్యాగం చేయని మానవుడై యున్నాడు; ఆయన అన్ని విషయములలో మనవంటివాడైనా, ఆయన దేవుడుగానే నిలిచియున్నాడు.

ప్రభువైన యేసు ఈ జగతికి అరుదెంచిన విధం తీవ్రమైన ప్రశ్నలను రేకెత్తిస్తుంది: తాను వచ్చిన తీరులో ప్రభువైన యేసు ఎందుకు ఈ భువికి ఏతెంచాడు? ఆయన మానవాళి మధ్య ప్రవేశించి, మనమధ్య నివసించి, సిలువపై మరణించడంలో గల ఉద్దేశమేమి? దేవుడుగా ఉన్న దేవుని కుమారుడు సంపూర్ణంగా మానవ రూపుదాల్చే అంతగా ఎందుకు తన్ను తాను తగ్గించుకున్నాడు? ఈ ప్రశ్నలన్నిటికి జవాబులు ఒకే ప్రతిపాదనలో సంక్షిప్తం చేయవచ్చు, "తన సువార్త పరిచర్య, మరణము, పునరుత్థానాల ద్వారా తన సంఘము అని ఆయన పిలుచుకొనే తన నామము కొరకు (ఉండబోయే) ప్రజలను ఆయన పిలుచుకొనడానికి వచ్చాడు" (మార్కు 10:45; లూకా 19:10).

మరోవిధంగా చెప్పాలంటే, ఆయన ఈ భూమిని సందర్శించిన దానికి ఫలితము సంఘమే. ప్రభువైన యేసు ఒక గ్రంథాన్ని వ్రాసినవాడో, ఒక కళాశాలను స్థాపించిన వాడో, ఒక భౌతికమైన కుటుంబాన్ని ఏర్పరచినవాడో కాదు. తన భూలోక పరిచర్యకు ఫలితం సంఘమనే ఏకైక వాస్తవం. కట్టుదునని ప్రభువు చెప్పిన ఒకే శరీరం ఆత్మసంబంధమైన శరీరమే, దానిని ఆయన "నా సంఘము" అని పిలిచాడు (మత్తయి 16:18). తన పరిచర్య కాలంలో ప్రభువు వేసిన ఒకే పునాది, ఆయన సంఘము కొరకైన పునాదియే. అందునుబట్టి, క్రీస్తు ఈ జగత్తునకేతెంచి జరిగింప బూనినది సంఘమనే ఏక వచనపు సృష్టియే.

## సువార్త (రచన)లచే దృఢపరచబడింది

సువార్త (రచన)ల యొక్క సందేశంలో ఈ సత్యం బలంగా దృఢపరచబడింది. సువార్త రచనలలో ప్రతి ఒక్కటి కూడా ఆయన మరణ పునరుత్థానాలవెంట వచ్చే

తొలి పెంతెకొస్తు దినాన ప్రభువైన యేసు స్థాపించనైయున్న సంఘము, పరలోక రాజ్యంవైపు చూపుతూ, దానియొద్దకు నడిపించింది.

సువార్త రచనలలో క్రీస్తుయొక్క జీవితాన్ని ఒకడు చదువుతూ ఉండగా, ఆయన పరిచర్యను గూర్చి మూడు అంశాలు ఉద్భవించాయి: (1) తాను నెరవేర్చడానికి వచ్చిన పని, (2) ఆయన పని యింకా ఎక్కువైన దానికొరకు సిద్ధపరచిన విధం (3) తన పని కొనసాగించవలసిన విధానం.

మొదటిది, వ్యక్తిగతమైన తన పరిచర్య కాలంలో ప్రభువైన యేసు లోక మంతటను సువార్త ప్రకటించడానికి పూనుకోలేదన్నట్టు సువార్త రచనలు సూచిస్తాయి. తన అపొస్తలులను ఏర్పరచుకున్న తరువాత, వారి సువార్త ప్రకటనకు ప్రత్యేకించి లోక వ్యాప్తమైన ఆదేశం యివ్వలేదుగాని, ఆయన వారి ఆసక్తిని నిమ్మళింపజేసి, "మీరు అన్యజనుల దారిలోనికి వెళ్లకుడి, సమరయుల యే పట్టణములోనైనను ప్రవేశింపకుడి గాని, ఇశ్రాయేలు వంశములోని నశించిన గొర్రెలయొద్దకే వెళ్లుడి" అని తెలియజేశారు (మత్తయి 10:5బి, 6). మనకు ఆశ్చర్యం కలుగునట్లుగా, తన పరిచర్య కాలములో ప్రభువైన యేసు పాలస్తీనాకే తన్ను తాను పరిమితి చేసుకొన్నాడు. రోమా ప్రపంచానికి వెలుపట ఉన్న దేశాలకు ఆయన ఎన్నడూ వెళ్లినవాడు కాడు. లోకంలోని చాల చిన్న ఏరియాలో సువార్త ప్రకటన, ఉపదేశంవలన తన పని పూర్తిచేయబడింది. వ్యక్తిగతమైన తన పరిచర్య కాలంలోనే ప్రభువు లోక వ్యాప్తంగా సువార్త చేయబూని ఉన్నట్టయితే, తన పనియందు సంపూర్ణంగా వేరైన మార్గంలో, లోకవ్యాప్తమైన విధానాలను, పద్ధతులను అనుసరించుతూ వెళ్లేవాడే.

రెండవది, ప్రభువైన యేసు జీవితము, కార్యములు, మరణము రానున్న ఒక దానికొరకు సిద్ధపరచుతున్నట్టు సువార్త రచనలు సూచిస్తాయి. "పరలోక రాజ్యము సమీపించియున్నది గనుక మారుమనస్సు పొందుడని" ప్రభువు ప్రకటించాడు (మత్తయి 4:17బి). "నీ రాజ్యము వచ్చుగాక" అంటూ ప్రార్థించుమని ఆయన తన శిష్యులకు నేర్పించాడు (మత్తయి 6:10ఎ). ఆయన చేస్తున్న అద్భుతాలకు ప్రతిచర్యగా తన పక్షంగా ప్రచారమిస్తూ తనను భౌతికమైన రాజుగా చేయకుండడానికి ఆయన జాగ్రత్తగా ఉన్నాడు. తన కార్యక్రమాన్ని జన సమూహాలు ప్రేరేపించడానికి ఆయన అవకాశమియ్య లేదు. ఆయన ఒక అద్భుతాన్ని చేసినప్పుడు, "ఎవనితోను చెప్పవద్దని" పొందినవానితో కొన్నిసార్లు చెప్పేవాడు (మత్తయి 8:4).[1] ఆయన పన్నెండు మంది అపొస్తలులను ఏర్పరచుకొని, వారికి ప్రత్యేకంగా తర్ఫీదునిచ్చాడు, అయితే తాను వెళ్లిపోయిన తరువాత జరుగనైయున్న పనికొరకు వారికి తర్ఫీదు నిచ్చినట్టు కన్పిస్తుంది (యోహాను 14:19).

మూడవది, ప్రభువైన యేసు పరిచర్య అసంపూర్ణమైనదైయున్నట్టి భావనను సువార్త రచనలు చిత్రించాయి. తండ్రి దేనికి ఆయనను పంపాడో ఆ పనిని ప్రభువు కావించాడు, కాని భూమిమీద తన జీవితం యొక్క అంతమందు, తన ఆరోహణము వెంట జరుగబోయే సంభవము కొరకును, ప్రత్యక్షతల కొరకును కనిపెట్టేలా ఆయన తన అపొస్తలులను సిద్ధపరచాడు. ప్రభువు తన అపొస్తలులకు యిలా తెలియజేశాడు, "ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (యోహాను 14:26). ఆయన యింకా వారితో యిలా అన్నాడు, "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును" (యోహాను 16:13). పునరుత్థానం తరువాత, ఆరోహణానికి కొంచెం ముందుగా, పైనుండి వారు శక్తిపొందువరకు యెరూషలేములో వేచియుండుడని ఆయన తన అపొస్తలులకు ఆజ్ఞాపించాడు. శక్తి పొందినతోడనే, యెరూషలేము మొదలుకొని సమస్త దేశ జనులలో (ఆయన పేరట) మారుమనస్సును పాప క్షమాపణయు వారు ప్రకటింపవలసియుంది (లూకా 24:46-49).

సంఘ, రాజ్య నిర్మాణానికి అవసరమైన మౌలిక సూత్రాలను లేక విషయాలను సమకూర్చడానికిగాను ప్రభువైన యేసు మరణానికి ముందు వెనుకల జరిగిన ప్రభువు యొక్క పరిచర్యకు ఈ లక్షణాలున్నట్టు స్పష్టంగా చూపుతాయి. భూమి మీదనున్న తన పని భారాన్ని మత్తయి 16:18లో ప్రభువు తన శిష్యులకు యిలా ప్రకటించాడు: "మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దానియెదుట నిలువనేరవు." ఈ విధంగా, సువార్తను ప్రకటించడానికి ప్రభువు రాలేదు; ప్రకటించడానికి సువార్త ఉండేలా ఆయన వచ్చాడు.

దక్షిణ డకోటాలోని ప్రఖ్యాతిగాంచిన రుష్మోర్ పర్వతాన్ని చెక్కిన కీర్తిగల గుట్‌జోన్ బర్గ్లమ్ అనే శిల్పి వాషింగ్‌టన్ డి.సి.లోని కాపిటల్ కొరకు అబ్రాహాము లింకన్ తలను కూడా శిల్పంగా చేశాడట. తన స్టుడియోలో చలువరాతి బ్లాక్‌తో దాన్ని అతడు చెక్కాడు. ప్రతి ఉదయం తన స్టుడియోను క్లీన్‌చేసే ఆడ మనిషి జీవం ఉట్టిపడుతున్నట్టున్న శిల్పాన్ని తొలి సారిగా తిలకించి, కొంతసేపు నిశ్చేష్టురాలై నిలిచి, అటు పిమ్మట, "ఈ రాతి బ్లాక్‌లో లింకన్ లాక్ చేయబడియున్నట్టు యితనికి ఎలా తెలిసింది?" అని అడిగినట్టు చెప్పబడింది. ఆ ప్రశ్నకు జవాబేమంటే, ఇతరులు చూడలేని దానిని బర్గ్లమ్

చూడగలడు. అతనికి చిత్రకారుని కన్నుంది, శిల్పియొక్క దృష్టి లేక తెలివి ఉంది. నైపుణ్యంగల తన చేతులు, దీర్ఘ గ్రహణతో చూడగల మనస్సుతో దాన్ని బయటికి తేకముందే ఆ (బ్లాక్‌లో) రాయిలో ఆ ముఖాన్ని అతడు చూడగలిగాడు.

సువార్త రచనల సహాయంతో, భూలోకమందు తన పరిచర్యలో ప్రభువైన యేసు ఏమి చూడ గలిగాడో మనం దాన్ని చూడగలుగుతాం. తన పరిచర్యలో మూసివేయబడి రానున్న రాజ్యము యొక్క సిద్ధపాటు దృష్టిలో ఉంచబడింది. ఆయన దాన్ని గూర్చి ప్రకటించాడు, దానికొరకు సిద్ధపడ్డాడు, తన రక్తంతో ఆయన దానిని కొన్నాడు.

## కార్యములచే స్థిరపరచబడింది

సంఘాన్ని స్థాపించే, రాజ్యాన్ని తెచ్చే ఉద్దేశం వెనుక కంట్రోలు చేస్తున్నవి ప్రభువైన యేసు యొక్క పరిచర్య, మరణము, పునరుత్థానాలు ఉన్నట్టు క్రొత్త నిబంధన పుస్తకమైన అపొస్తలుల కార్యాలు స్థిరపర్చుతోంది. సువార్త రచనలు యథార్థంగా సత్యాన్ని ప్రకటించాయి, అపొస్తలుల కార్యాలేమో సజీవమైన రంగుల ఉదాహరణలతో ఆ ప్రకటనను స్థిరపరచాయి.

ప్రభువైన యేసు ఆరోహణమైన పది దినాలకు, పెంతెకొస్తు దినాన అద్భుత రీతిగా పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి వచ్చాడు (అపో. 2:1-4); ప్రభువైన యేసు యొక్క మరణం, సమాధి, పునరుత్థానాల సువార్త తొలిసారిగా ప్రకటింపబడింది; వారి పాపక్షమాపణ నిమిత్తము, ఈ సువార్తకు విశ్వాసం, మారుమనస్సు, బాప్తిస్మం చేత విధేయత చూపవలసిందిగా ప్రజలు ఆహ్వానించబడ్డారు (అపో. 2:38; లూకా 24:46, 47); ప్రకటింపబడిన వాక్యాన్ని అంగీకరించి, బాప్తిస్మం పొందడం ద్వారా మూడు వేలమంది ఆ ఆహ్వానాన్ని అంగీకరించారు (అపో. 2:41). గనుక, రాత్రిని పగలు వెంటాడినట్టే, ప్రభువైన యేసు యొక్క పరిచర్యను వెంబడించి మన ప్రభువు యొక్క సంఘం జన్మించింది.

అపొస్తలుల కార్యంలో మిగిలినది సంఘం పవిత్రమైన ప్రేమ యొక్క జ్వాలగా, యెరూషలేమునుండి, యూదయకు, సమరయకు మరియు అక్కడను దాటి, రోమా సామ్రాజ్యంలో యితర భాగాలకు కదలిపోయె కథయే. ఎప్పుడైనా దైవ ప్రేరేపితమైన ప్రకటన అపొస్తలుల కార్యాల్లో సంభవించిందంటే, శ్రోతలు ప్రకటించిన వాక్యానికి లోబడడంవలన సంఘంలోనికి వస్తూ ఉన్నారు. అపొస్తలుల కార్యాల్లో ఎప్పుడైన సువార్త ప్రయాణం జరిగిందంటే, ప్రపంచంలోని నూతన ప్రాంతాలలో సంఘాలు మేల్కొల్ప

బద్దాయి. అపొస్తలుల కార్యాల్లో పౌలు యొక్క మూడు సువార్త ప్రయాణాలకు ప్రతిఫలంగా లోకమందంతట యెరూషలేమునుండి ఇల్లూరికు ప్రాంతమువరకు సంఘాలు నాటబద్దాయి (రోమా 15:19). క్రీస్తు ఈ లోకానికి అవతరించినదానికి ప్రతిఫలంగా సంఘం వచ్చిందనే తీర్మానానికి రాకుండ అపొస్తలుల కార్యాలను చదువలేదు.

ఒక సువార్తికుడు ఒకప్పుడు యిలా అన్నాడు, "లోకమంతట సువార్తను ప్రకటించాలనే మన పనిలో, ప్రభువైన యేసు ఉపయోగించిన పద్ధతులనే మనం కూడా ఉపయోగించాలి," పన్నెండుమందిని మన చుట్టు సమకూర్చి, భవిష్యత్ పనికి వారిని తర్ఫీదు చేద్దాం. తాను ఉపయోగించిన పద్ధతిలో లోకమంతటికి సువార్తను ప్రకటించడానికి ఎలా చేయాలో ప్రభువు మనకు సూచించాడు. తాను చేసిన ప్రతి విషయములో ప్రభువైన యేసు తప్పక పరిపూర్ణుడైయున్నాడు. ఆయన పరిచర్యను మనం సమగ్రంగా పఠించాలనుకుంటే, వ్యక్తిగతమైన తన పరిచర్యలోని ఉద్దేశం లోకవ్యాప్తంగా సువార్త చేయడం కాదని బయలుపరచుతుంది. అది సంఘానికి పునాది వేయడం; ప్రపంచ సువార్త ప్రకటన కొరకు ఉన్న బ్లూ ప్రింట్ ముక్కలను ఒకదానితో నొకటి కలపడమైయుంది. తన ఏకైక ఉద్దేశం నెరవేర్చుకొనడానికి గాను ఆయన వినియోగించిన మార్గం, విధానం అనుకూలమైనది. ఆ పని లోకవ్యాప్తంగా తన అనుచరులకు అప్పగించిన సువార్త పనికి భిన్నమైనది.

అపొస్తలుల కార్యాల్లో అపొస్తలులును మరియు యితర దైవ ప్రేరేపితులైన మనుష్యులు ప్రభువు ఉపయోగించిన మార్గాలనే ఉపయోగించినట్టు మనం చూడము. తర్ఫీదు యివ్వడానికి తన చుట్టు పన్నెండుమందిని కూర్చుకొని ఉపదేశించిన ఆయన విధానాన్ని అనుకరించడానికి ప్రయత్నించలేదు. దానికి బదులుగా, వారి ప్రసంగం, ఉపదేశంద్వారా అపొస్తలులు, యితర దైవ ప్రేరేపితులైన మనుష్యులు జనులను సంఘానికి తీసికొని వచ్చారు. నూతనమైన ఈ క్రైస్తవులు పెంచబడి, తర్ఫీదు చేయబడి, ప్రోత్సహించబడి, సంఘంలో భాగంగా సంఘంచేతనే సేవకొరకును, సువార్త చేయడానికి నేర్పించబడతారు. సంఘ జీవితం ప్రభువైన యేసు యొక్క భూసంబంధమైన పరిచర్యకు ప్రతిఫలమన్నట్టు అపొస్తలుల కార్యాలు మనకు చూపుతుంది. క్రీస్తు జీవితం క్రొత్త నిబంధనలో 48 శాతాన్ని, మిగిలిన 52 శాతం క్రీస్తుయొక్క జీవితం, మరణం, పునరుత్థానాలు ఉత్పత్తి చేసిన సంఘాన్ని సూచించుటతో నిండియుంది.

## పత్రికలచే తిరిగి దృఢపరచబడింది

క్రీస్తు యొక్క భూసంబంధమైన జీవితం మరియు మరణం అనేవాటి సహజమైన ఫలితం సంఘము అనే సత్యాన్ని వర్తింపజేస్తూ క్రొత్త నిబంధన పత్రికలు నొక్కి చెప్పుతున్నాయి. సువార్త రచనలు ఈ సత్యాన్ని దృఢంగా లేక రూఢిగా చెప్పుతున్నాయి, అపొస్తలుల కార్యాలు దీన్ని విస్తృతి లేక అత్యధికం చేస్తుంది, పత్రికలు దీన్ని వర్తింప జేస్తున్నాయి. ఆయన ఆత్మసంబంధమైన శరీరముగా ఉండుట ద్వారా క్రీస్తు ప్రభువు యొక్క జీవితానికి మనం ఎలా లోబడాలో లేక ప్రత్యుత్తరమివ్వాలో పత్రికలు చూపుతున్నాయి.

విశ్వాసము, విధేయత ద్వారా క్రీస్తు వద్దకు రాగోరి వచ్చిన ప్రజలకు పత్రికలు వ్రాయబడ్డాయి. క్రీస్తుయొక్క జీవితం, మరణం, పునరుత్థానాలవలన కలిగి తాజాగా కేంద్రీకృతము చేయబడిన కాలములో వారు జీవించారు. దైవ ప్రేరేపితులైన మనుష్యుల యొక్క వర్తమాన భావమేమంటే, ప్రభువుగా క్రీస్తు ఘనపరచబడ్డాడని, ఆయన సంఘంగా రూపొంది, అలా (సంఘంగా) నిలిచి యుండడం ద్వారా మనమధ్య ఆయన జీవించిన మానవ జీవితం సరిగా స్వీకరింపబడింది అనేదే.

క్రీస్తు యొక్క ఆత్మసంబంధమైన శరీరముగా జీవించుతూ, సేవచేస్తూ ఉండాలనే ప్రతి పత్రికలోను క్రీస్తు అనుచరులు ప్రేరేపింపబడ్డారు. పత్రికలన్నీ ఏకంగా సమకూర్చి నప్పుడు, అన్నిరకాలైన పరిస్థితుల్లో మరియు వెవ్వేరైన స్థలాలలో క్రీస్తు సంఘంగా ఎలా ఉండాలి, ఎలా నడుచుకోవాలి అనే వాటిని నిజంగా సూచించే "గైడెన్స్ మాన్యూల్"గా అవి అమర్చబడతాయి. క్రీస్తు యొక్క భూసంబంధమైన పరిచర్యను మన జీవితాలకు ఎలా వర్తింపజేసికోవాలో అవి మనకు బోధిస్తాయి.

విధేయతతో కూడిన విశ్వాసం ద్వారా ఆయన శరీరంలోనికి ప్రవేశించుటచే ప్రభువుగా యేసుకు మనం అర్పించుకుంటాం. విశ్వాసం యొక్క తన చివరి కార్యాన్ని క్రీస్తును ధరించుకునే దానితో పౌలు పోల్చాడు (గలతీ. 3:27). పత్రికల ప్రకారం, విశ్వసించుట, మారుమనస్సు పొందుట; ప్రభువైన యేసును దేవుని కుమారుడని ఒప్పుకొని రక్షణ కొరకు బాప్తిస్మం పొందుటద్వారా ఆయన సంఘంలో ప్రవేశించేవరకు ఏ ఒక్కడును ప్రభువునకు లోబరచుకొన్నవాడు కాదు.

ఆత్మ సంబంధమగు ఆయన శరీరమైన సంఘమందు దేవుని కుటుంబముగా చేరి జీవించడం, ఆరాధించడంవలన మనము ప్రభువైన యేసు యొక్క జీవితాన్ని, మరణాన్ని, పునరుత్థానాన్ని ఘనపరచువారమైయుంటాం. పౌలు యిలా అన్నాడు,

ఇందులో యూదుడని గ్రీసుదేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; క్రీస్తుయేసునందు మీరందరు ఏకముగా ఉన్నారు (గలతీ. 3:28).

ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవము లన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము (రోమా 12:4, 5).

... అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించులాగున, దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి, శరీరమును అమర్చియున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందినప్పుడు అవయవము లన్నియు దానితో కూడా సంతోషించును.

అటువలె, మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు (1 కొరింథీ. 12:25-27).

ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, పౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధరాత్రివరకు విస్తరించి మాటలాడెను,... (అపొ. 20:7).

దేవుని కుటుంబంగాను, క్రీస్తు సంఘంగాను మనం జీవించుతూ, ఆరాధించలేక పోయినప్పుడు, క్రీస్తు ఏమి సాధించడానికి అవతరించాడో, ఆయన ఏమి స్థాపించ డానికి మరణించాడో వాటిని మనం తీసివేసిన వారమైయుంటాం.

ఆయన శరీరమైన సంఘంగా ఉండడానికి ప్రభువైన యేసు మనలను పిలిచాడు. క్రీస్తు సంఘం కాకుండ మరి ఏ యితర సంఘం లేక శరీరంగా ఉన్నట్టు ఆయన ప్రజలను పత్రికలు ఎన్నడు వర్ణించలేదు. పత్రికల ప్రకారం, తన్ను వెంబడించేలా ప్రభువు ఒకే మార్గాన్ని, తన్ను సేవించడానికి ఒకే ఒక మార్గాన్ని, తాను దయచేసిన రక్షణను తన రక్తం ద్వారా పొందడానికి ఒకే విధానాన్ని ఆయన ఏర్పాటు చేశాడు. ఆ మార్గం, లోకంలో ఆత్మసంబంధమైన తన శరీరంగా, నమ్మకంగా జీవించడమే.

ఇంటి మూలన ఒక చిన్న బాలిక బైబిలును కనుగొన్నది. ఆమె దానిని తన చేత ఎత్తిపట్టుకొని, "అమ్మా, యిది ఏం పుస్తకం?" అని తన తల్లిని అడిగింది. "అది బైబిలు, దేవుని గ్రంథం" అని తల్లి చెప్పింది. "మనం దానిని ఎన్నడు ఉపయోగించం

గనుక దాన్ని తిరిగి ఆయనకు ఎందుకు పంపకూడదు?" అని ఆ చిన్నపిల్ల గుచ్చుకొని పోయే దృష్టితో సలహా యిచ్చింది.

ఇంతకు సత్యమేమంటే, మనం దాన్ని చదువవచ్చుగాని, నిజంగా దాన్ని ఉపయోగింపకపోవచ్చు. మన ప్రతి సంభాషణలో బైబిలును కోట్ చేయవచ్చు, అనుదినం చదువుతూనే ఉండవచ్చు, అయినా దాన్ని వర్తింపజేయడంలో తప్పిపోవచ్చు. దిన చర్యలో క్రీస్తు సంఘంగా ఉండడం అనే దాన్ని నిజమైన వర్తింపుగా బైబిలు కోరుతోంది. మనం ఏమి కావాలని బైబిలు కోరుతుందో అలాగైయున్నప్పుడు మాత్రమే దానిని సరిగాను, తగినట్టుగాను ఉపయోగించే వారమైయుంటాం.

## ముగింపు

గనుక, క్రీస్తు నరరూపు దాల్చుటలో ఉన్న పని "సంఘము" అనే ఆత్మసంబంధమైన క్రీస్తు శరీరాన్ని సృజించడమేనని క్రొత్త నిబంధన అంతా ఏకమై బోధిస్తుంది. దాన్ని వాగ్దానం చేయడం ద్వారా సువార్త రచనలు దాన్ని స్థాపిస్తున్నాయి, దానికి రూపుదిద్దుట ద్వారా లేక చిత్రించడం ద్వారా అపొస్తలుల కార్యాలు స్థిరపరచుతుంది, జీవితానికి అనుభవంలో వర్తింపజేయడం ద్వారా పత్రికలు దృఢపరచుతున్నాయి.

జీవించి, మన రక్షణకొరకు మృతినొంది, తిరిగి లేచినవానికి మనం సవ్యంగా ప్రత్యుత్తర మిచ్చే ఒకే మార్గం, ఆయన సంఘంలో ప్రవేశించి, నమ్మకమైన సభ్యులుగా అందులో జీవించడమేనని క్రొత్త నిబంధన చెప్పుటచేత, దానిని వెంబడించే ప్రశ్న యిది: "నీవు ఆయన శరీరములో ఉన్నావా?" జీవితం యొక్క అంతానికి వచ్చి, జీవితం యొక్క నిజమైన ఉద్దేశాన్ని పోగొట్టుకొన్నట్టు గుర్తించడం ఎంత గొప్ప పొరపాటై యుంటుంది! దానికంటె మరి విషాదకరమైన సంగతి దేవుని కుమారుడు ఈ జగత్తుకు అరుదెంచిన ఉద్దేశాన్ని మిస్ చేసికొనడం, రక్షణ యొక్క దైవికమైన సందేశాన్ని క్రొత్త నిబంధన ఎంత నిశ్చయంగా యిస్తుందో, ఎంత నిశ్చయంగా క్రీస్తు ఈ భూలోకానికి నరరూపులో వచ్చాడో అంతే నిశ్చయంగా ఆయన శరీరంలోనికి ప్రవేశింపని ఎవడైనా తన జీవిత ప్రయాణపు అంతమందు క్రీస్తు ఈ లోకానికి ఎందుకు వచ్చాడో దాని ఉద్దేశాన్ని మిస్ చేసికొన్నవాడై యుంటాడు. ఈ ముగింపు క్రొత్త నిబంధన అంతటియొక్క ప్రాథమిక ఉపదేశమై యుంది!

ఇక్కడ సంగ్రహమైన తన జీవిత అంతమునకు క్రీస్తు చేరుకున్నప్పుడు, "తండ్రీ, చేయుమని నీవు నా కాజ్ఞాపించిన దానిని చేశాను. నా కొరకు ఏర్పరచిన నీ పనిని

నేను నెరవేర్చాను" అని ఆయన చెప్పగలడు. రాజ్యాన్ని ఏలుతూ, స్వార్థపరమైన పనులను జరిగించుకొంటూ దీర్ఘకాలము రాజ భవనంలో జీవించేదానికంటే, దేవుని చిత్తము యొక్క పరిధిలో ఆయన ఉద్దేశాలను నెరవేర్చుతూ కొద్ది సంవత్సరాలు ఈ భూమిమీద బ్రదకడం శ్రేష్ఠం. "దేవా, ఈ లోకంలో నీవు నాకు ప్రసాదించిన సంవత్సరాలను నేను గడిపాను, మరియు నేను ఏమి చేయగోరుకున్నానో దానినే జరిగించాను. నా కొరకు నేను ఏర్పరచుకొన్న మార్గాన్నే వెంబడించానని" మాత్రమే అనేక మంది జనులు తమ జీవితాంతమందు చెప్పగలుగుతారు.

జీవితాంతమునకు మనం చేరుకున్నప్పుడు, "ప్రభువా నేనేమైయుండాలో, ఏమి చేయాలో లేఖనాల ద్వారా నేను కనుగొన్నాను, ఆ పనికి నన్ను నేను అప్పగించుకొన్నాను. నమ్మకంగా భూమిమీద నిన్ను మహిమపరచడానికి నేను ప్రయత్నించాను, నీవు నాకు దయచేసిన ఏర్పాటుననుసరించి జీవించడానికి కృషి చేశాను. క్రీస్తు సంఘంగా నేను జీవించాను" అని మనము చెప్పగలుగుదుము గాక.

## పరిశీలనకైన ప్రశ్నలు

(*జవాబులు – 251వ పేజీలో*)

1. ప్రపంచ చరిత్రలో సంభవించిన వాటన్నిటిలో మిక్కిలి ఘనమైన సంఘటన ఏది? నీ జవాబుకు ఒక కారణమిమ్ము.
2. ప్రభువైన యేసు సంపూర్ణంగా మానవుడా లేక పాక్షికంగా మానవుడా?
3. ప్రభువైన యేసు సంపూర్ణంగా దేవుడా (దైవమా) లేక పాక్షికంగా దైవమా?
4. ప్రభువైన యేసు భూలోకానికి ఎందుకు అవతరించినట్టు? ఆయన నెరవేర్చడానికి వచ్చిన ఒక ఉద్దేశమేమి?
5. రాబోయే ఎదో యొకదానికి ప్రభువైన యేసు పరిచర్య ఎలాగు సిద్ధపాటో చూపుము.
6. క్రొత్త నిబంధనలో పత్రికల యొక్క పని ఏమి?
7. ఆయన సంఘములో ఉండకుండ ప్రభువైన యేసు జీవితానికి తగినట్టుగా మనము బదులివ్వగలమా?
8. ఆయన సంఘంలో ఉండకుండ ఈ లోకంలో ప్రభువైన యేసు యొక్క పనిని మనం నెరవేర్చగలమా?

## పద సహాయకారి

**సంఘమునకు చేర్చబడిరి –** విధేయులైన దేవుని ప్రజలలో ఒకడుగా చేయబడ్డాడు. గ్రేట్ కమీషన్‌లో ప్రభువుచేత నియమింపబడిన షరత్తులకు విధేయులైన వారందరు రక్షింపబడిన ఆ శరీరంతో (జనులతో) దేవునిచే చేర్చబడతారు (అపొ. 2:41, 47).

**క్రీస్తు సంఘం –** కట్టడం కాదు, సువార్తకు విధేయులై సంఘములో చేర్చబడిన గుంపు (జనం) (అపొ. 2:36–47వరె).

**పత్రిక –** ఉత్తరం. అనేక క్రొత్త నిబంధన పుస్తకాలు (రోమీయులకు మొదలుకొని ప్రకటనవరకు) క్రైస్తవులకు వ్రాయబడిన పత్రికలే.

**సువార్త ప్రకటన –** సువార్తను పంచుకునే అలవాటు. ఉదాహరణకు, తిమోతి, సువార్తికుని పని చేయవలసిందిగా చెప్పబడ్డాడు (2 తిమోతి 4:5).

**అన్యజనుడు –** యూదుడుకాని వ్యక్తి

**యూదులకు సంబంధించిన –** యూదా జాతి, లేక ఇశ్రాయేలీయులు; యాకోబు ద్వారా వచ్చిన అబ్రాహాము సంతతివారు.

**దేవుని రాజ్యము –** మనుష్యుల జీవితాలలోను, వారి హృదయాలలోను ప్రభువైన యేసు యొక్క ఏలుబడి లేక పరిపాలన

**నీతి –** దోషముగాని పాపముగాని లేని స్వభావము తన మట్టుకు అది నరునికి అసాధ్యం గనుక, "నీతి"గా ఉండడమంటే, దేవుని యొక్క క్షమాపణ పొందడం, దేవుని ఎదుట నిర్దోషిగా తీర్చబడడం, పాపమంతటినుండి కడగబడడం అని అర్థం. అనుదినం ఆయన వాక్య ప్రకారము జీవించుట ద్వారా క్రైస్తవుడు దేవునితో సరియైన సంబంధం గలవాడుగా ప్రదర్శించుకొంటాడు.

---

[1]మత్తయి 9:30; 12:16; 17:9; మార్కు 1:44; 3:12; 7:36; 8:30; 9:9; లూకా 4:41; 8:56; 9:21లను కూడా చూడు. "ఎవనితోను చెప్పవద్దు" అనే బలమైన ఆజ్ఞను గూర్చి J.W. McGarvey యిలా వ్రాశాడు: దానివలన జనులలో కలిగే ఉత్సాహం సైనిక అధికారులవలన జోక్యం పుచ్చుకోవలసినంత తీవ్రరూపం దాల్చకుండ కాచుకునే దానికి అది అవసరమైయున్నట్టు లెక్కించబడింది. మరియు ప్రభువైన యేసు బోధలను సూచించే విషయంలో జనులను నెమ్మదిగా ఉంచ శక్యం కాకుండా పోయేదే (మార్కు 1:45ను కూడా చూడు). కొన్నిసార్లు, పరిస్థితి అవసరం కాగా, ఆయన తన మార్గాన్ని వెనుకకు త్రిప్పుకునేవాడు, తాను వారికి ఏమి చేశాడోవెళ్ళి జనులతో చెప్పుమని ఆజ్ఞాపించువాడు (J.W. McGarvey, *The New*

*Testament Commentary: Matthew and Mark* [N.P., 1875; reprint Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.], 75).